---

పల్లవి: కన్నుల లోగిలిలో వెన్నెల విరిసింది చల్లని జాబిలితో స్నేహం కుదిరింది

చెలిమి తోడుంటే చాలమ్మా లేనిది ఏముంది . ఆశ చిటికేస్తే చాలమ్మా అందనిదేముందీ ....\పల్లవి\

గున్నమావి గొంతులో తేనె తీపి నింపుతూ కోయిలమ్మ చేరుకున్నది

ఎండమావి దారిలో పంచదార వాగుల కొత్త పాట సాగుతున్నది

ఒంటరైన గుండెల్లో ఆనందాల అందెలతో ఆడే సందడిది

అల్లిబిల్లి కాంతులతో ఏకాంతాల చీకటిని తరిమే బంధమిదీ

కలతెరగని కళలను చూడు కంటికి కావలి నేనుంట

కలతేరగని వెలుగులు నేడు ఇంటికి తోరనమనుకుంట \పల్లవి\

పంచుకున్న ఊసులు పెంచుకున్న ఆశలు తుళ్ళి తుళ్ళి ఆడుతున్నవి

కంచె లేని ఊహలె పంచె వన్నె గువ్వలై నింగి అంచు తాకుతున్నవి

కొత్త జల్లు కురిసిందీ బ్రతుకే చిగురు తోడిగేలా వరమై ఈ వేల

వానవిల్లు విరిసింది మిన్ను మన్ను కలిసేలా ఎగసే ఈ వేల

అణువణువును తడిపిన ఈ తడి అమృతవర్షిని అనుకోన

అడుగడుగున పచ్చని బాటను పరిచిన వనమును చూస్తున్న \పల్లవి\

చెలిమి తోడుంటే చాలమ్మా లేనిది ఏముంది ఆశ చిటికేస్తే చాలమ్మా అందనిదేముంది

www.telugulyrics.org